# Visit of Stephen E. Biegun, Deputy Secretary of State of the United States of America (October 12-14, 2020)

October 13, 2020

# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి స్టీఫెన్ ఇ. బీగన్ పర్యటన (అక్టోబర్ 12-14, 2020)

అక్టోబర్ 13, 2020

యూఎస్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి స్టీఫెన్ బీగన్ 12-14 అక్టోబర్ 2020 తేదీల్లో న్యూఢిల్లీలో పర్యటిస్తున్నారు.

ఈ పర్యటన సందర్భంగా, ఆయన 13 అక్టోబర్ 2020న విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లాతో చర్చలు జరిపారు. రాజకీయ, భద్రత మరియు రక్షణ, ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక మరియు ప్రజా సంబంధాలు సహా భారత్-యూఎస్ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జరుగుతున్న మొత్తం కార్యక్రమాలన్నింటినీ వారు సమీక్షించారు. పరస్పర ప్రయోజనాలు కలిగిన అనేక ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై వారు అభిప్రాయాలను పంచుకున్నారు. మరీ ముఖ్యంగా 2021-22 కాలవ్యవధికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ సభ్యత్వం సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో సహకారాన్ని పటిష్టం చేసుకోవడానికి గల మార్గాలపై వారు చర్చించారు.

ఈ పర్యటన సందర్భంగా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మరియు జాతీయ భద్రతా సలహాదారును కూడా యూఎస్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కలుసుకున్నారు అలాగే ప్రస్తుత ద్వైపాక్షిక సహకారంపై చర్చించడంతో పాటు ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

భారత్-యూఎస్ వార్షిక వర్చువల్ ఫోరమ్ ప్రారంభ సెషన్, ట్రాక్ 1.5 చర్చల్లో యూఎస్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి మరియు విదేశాంగ కార్యదర్శి పాల్గొన్నారు. కోవిడ్-19 మహమ్మారిపై పోరులో భారత్-యూఎస్ మధ్య ప్రస్తుత సహకారం అలాగే ద్వైపాక్షిక బంధాన్ని బలోపేతం చేసుకోవడం, బహుళపక్ష వేదికలపై సహకారం గురించి వారు మాట్లాడారు.

వివిధ ద్వైపాక్షిక అంశాల గురించి చర్చించడంతో పాటు భారత్-యూఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవడానికి కట్టుబడటంలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి బీగన్ పర్యటన కీలకమైన అవకాశాన్ని అందించింది.

ద్వైపాక్షిక, ప్రాంతీయ, అలాగే ప్రపంచ అంశాలు సహా పరస్పరం ప్రయోజనం కలిగిన విషయాల్లో ఉన్నత స్థాయి సంప్రదింపులను కొనసాగించేందుకు ఇరు పక్షాలు ఎదురుచూస్తున్నాయి.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 13, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.